సీఎస్పీలో అక్రమాల బాగోతం!?

- ఆర్జీ-1లో అక్రమాలపై గొంతు విప్పిన అదృశ్య కార్మికులు
- సీఎస్పీ లో 'తోటి కార్మికులు' పేరుతో వాల్ పోస్టర్ల కలకలం

సీఎస్పీ వద్ద తోటి కార్మికుల పేరుతో వేసిన వాల్‌పోస్టర్లు

పెద్దపల్లి, నవంబర్ 21(నమస్తే తెలంగాణ) : రామగుండం ఆర్జీ-1 పరిధిలోని సీఎస్పీ అవినీతి అక్రమాలకు అడ్డాగా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొన్నేళ్లుగా ఇందులో పాతుకుపోయిన ఒక అధికారితోపాటుగా గుర్తింపు సంఘంలో పనిచేస్తున్న ఓ కార్మిక నేత కలసి అక్రమాలకు తెరతీశారని ఆరోపిస్తూ కొందరు కార్మికులు రహస్యంగా గొంతు విప్పారు. సీఎస్పీ ఆవరణలో రెండు పేజీలతో 'తోటి కార్మికులు' పేరుతో తమ పేర్లు ప్రకటించకుండా వాల్ పోస్టర్లు వేసి అందులో సీఎస్పీలో జరుగుతున్న అక్రమాలను నిగ్గు తేల్చారు. అందులోని అంశాలను 'నమస్తే తెలంగాణ' వెలుగులోకి తీసుకువస్తున్నది. ఇందులో 'ప్రియమైన సీఎస్పీ కార్మికులారా..' అని పేర్కొంటూ మొదలై, గత ఏడెనిమిది సంవత్సరాలుగా సీఎస్పీలో పాతుకుపోయిన హెచ్‌వోడీ దాసరి శ్రీనివాస్, గుర్తింపు సంఘం పిట్ సెక్రటరీ బండి మల్లేశ్, ప్రస్తుతం ఐఎన్‌టీయూసీలో పనిచేస్తున్న గుల్ల మల్లికార్జున్ అక్రమాలకు పాల్పడుతున్నారని అందులో ఆరోపించారు. రైల్వే లోడింగ్‌లో విపరీతమైన పెనాల్టీలు, కొత్త బెల్టులు క్లీనింగ్ లేక కట్టింగ్ అయితే తీసి పారేస్తున్నారని వాపోయారు. సీఎస్పీలో ఖాళీలు ఏర్పడినప్పుడు గతంలో ప్యానల్ లిస్టు తీసి మొదటి స్థానంలో ఉన్నవారిని వేసే వారని, కానీ ప్రస్తుతం రిలే-బీలో కన్వేయర్ ఆపరేటర్-2 పోస్టులు ఖాళీ ఏర్పడితే నెలలు గడుస్తున్నా వేయకుండా జూనియర్ కార్మికులకు మాయమాటలు చెప్పి, మొదటి ప్యానల్ లిస్టుకు తీసుకొస్తామని చెప్పి వారి దగ్గర ప్రమోషన్ కోసం లంచం మాట్లాడుకొని నాలుగో స్థానంలో ఉన్నవారిని మొదటి స్థానంలోకి తీసుకొచ్చి వారికి ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ప్రైవేటు లోడర్ల యాజమానితో కుమ్మక్కై లోడర్లు పనిచేయకున్నా ఖాళీగా స్టార్ట్ చేసి రన్నింగ్‌లో పెట్టి రీడింగ్ రాస్తున్నారని, ఇలా చేయడం వల్ల రూ.లక్షల బిల్లులు కాంట్రాక్టర్‌కు ఇప్పిస్తున్నారని ఆరోపించారు. వీటితోపాటు అనేక అంశాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆ వాల్‌పోస్టర్లలో కోరడం స్థానికంగా కలకలం రేపుతోంది. ఈ విషయమై ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన ఫోన్ అందుబాటులోకి రాలేదు.

ముదిరాజ్‌ల సంక్షేమానికి కృషి

కాల్వశ్రీరాంపూర్, నవంబర్21: ముదిరాజ్ కులస్తులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. జాతీయ మత్స్యశాఖ దినోత్సవం సందర్భంగా పెగడపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన లోగోను ఆవిష్కరించి, జెండా ఎగుర వేశారు. అనంతరం ముదిరాజ్ కులస్తులు ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ అరెల్లి సుజాత రమేశ్, మాజీ ఎంపీటీసీ సుముఖం నిర్మల మల్లారెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు రానవేన శ్రీనివాస్, సదయ్య, తిరుపతి, సతీశ్, రవి, వెంకటేశ్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్, నవంబర్ 21 : గర్రెపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కుందేళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్య పారిశ్రామిక దినోత్సవం, ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి తిరుపతి, ఉపాధ్యక్షుడు లచ్చయ్య, డైరెక్టర్లు దినేశ్, మహేశ్, సంపత్, తిరుపతి, కనుకయ్య, కుందేళ్ల సంపత్, మత్స్యకారులు, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

జూలపల్లి, నవంబర్ 21 : ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా వడ్కాపూర్‌లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద పతాకాన్ని ఎగుర వేసి పలువురికి స్వీట్లు పంచిపెట్టారు. ఇక్కడ సంఘం అధ్యక్షుడు కనకట్ల స్వామి, ఉపాధ్యక్షుడు జెట్టి సతీశ్, కోశాధికారి తీగల రమేశ్, డైరెక్టర్లు జెట్టి రాజయ్య, కనకట్ల శ్రీనివాస్, జెట్టి వెంకటేశం, కనకట్ల కొండయ్య, దావల్ల రాజయ్య, చిక్కుడు స్వామి పాల్గొన్నారు.

పెద్దపల్లి కమాన్, నవంబర్ 21 : జిల్లా కేంద్రంలోని తెనుగువాడలో ప్రపంచ మత్స్యశాఖ దినోత్సవం నిర్వహించారు. జిల్లా మత్స్యశాఖ చైర్మన్ కొలిపాక నర్సయ్య ముదిరాజ్ జెండాను ఆవిష్కరించి, మత్స్యకారులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కొలిపాక సంపత్, భూతగడ్డ తిరుపతి, సారయ్య, ధర్మయ్య, మౌటం చంద్రమౌళి, కాల్వ రాజేశం, కొలిపాక రాము, గంగుల సంతోష్, కల్యాణ్, వేల్పుల సంతోష్, దేవేందర్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

మంథని, నవంబర్ 21: ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని స్థానిక బోయినిపేటలోని ముదిరాజ్, బెస్త కులస్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బోయినిపేట నుంచి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వరకు మత్స్యకారులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతికుమార్, సబ్బని సమ్మయ్య, అంకరి కుమార్, పోలు కనుకరాజు, గంధం వెంకటస్వామి,అంకరి లింగయ్య, బయ్యా రాజేష్, కుంట బద్రి, సబ్బనీ సంతు, బొజ్జ శ్రీనివాస్, రాజ్, పోలు శివ, అంకరి శివలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన పుట్ట మధూకర్

మంథని, నవంబర్ 21: స్థానిక ఎస్ఎల్‌బీ గార్డెన్స్‌లో కిరణ్-పూజ వివాహ వేడుకల్లో గురువారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించారు.

ముత్తారం, నవంబర్ 21: పారుపల్లికి చెందిన మీనుగు శ్రీనివాస్, స్వరూప దంపతుల కుమార్తె శ్రీజ, సాయికుమార్ వివాహం మండల కేంద్రంలోని వెంకటలక్ష్మీ గార్డెన్‌లో జరుగగా, వధూవరులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొని ఆశీర్వదించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, నాయకులు గుజ్జుల రాజిరెడ్డి, సుదాటి రవీందర్ రావు, నూనె కుమార్, గాదం స్రవంతి శ్రీనివాస్, నాయకులు అలువోజు రవీందర్, గాజుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ బస్సుల ఆలస్యంతో ఆందోళన

అంతర్గాం, నవంబర్ 21: లింగాపూర్ మోడల్ స్కూల్‌కు చెందిన బస్సుల రాకపోకలు నడుస్తుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈమేరకు గురువారం గోదావరిఖని నలుమూలల నుంచి విద్యార్థులను గమ్య స్థానాలకు చేర్చడంలో సాయంత్రం 5 గంటల వరకు రావల్సిన బస్సులు 6 గంటలు దాటినా రాకపోవడంతో పికప్ పాయింట్ల వద్ద తల్లిదండ్రులు నిరీక్షించారు. భయాందోళన చెందారు. బస్సుల ఆలస్యానికి పాఠశాల యాజమాన్యం ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకపోవడంతో అసలేం జరిగిందోనని తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. ఉదయం సైతం బస్సులు ఆలస్యంగానే వచ్చాయని, సాయంత్రం కూడా గంటన్నర ఆలస్యంగా రావడంతో ఏదైనా జరిగి ఉంటుందా? అని తల్లిదండ్రులు కంగారుపడ్డారు. తరచూ ఇదే సమస్య ఎదురవుతున్నదని తల్లిదండ్రులు కలిసి ఇటీవల గోదావరిఖని ఆర్టీసీ డీఎంను కలిశారు. పాఠశాల సమయానికి బస్సులు నడిపించాలని కోరారు. అయినా విద్యార్థులను గమ్య స్థానాలకు చేర్చడంలో బస్సులు ఆలస్యం కావడంతో తల్లిదండ్రులు ఆవేదనకు గురవుతున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, నాంపెల్లి నరేష్, S/o. రామస్వామి, వయస్సు: 31 సం॥లు, వృత్తి: బిజినెస్, రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సుల్తానాబాద్, జిల్లా పెద్దపల్లి, మండలము సుల్తానాబాద్, రెవెన్యూ గ్రామము చిన్నకల్వల, గ్రామపంచాయతి చిన్నకల్వల శివారులోని నివేశన ఖాళీ సర్వే నెంబరు 74C/4/2 లో విస్తీర్ణము 155.00 చ॥గ॥ నివేశన ఖాళీ స్థలము, 74C/5/2 లో విస్తీర్ణము 155.00 చ॥గ॥ మొత్తము విస్తీర్ణము 310.00 చ॥గ॥ లేదా 259.19 చ.మీటర్లు, ప్లాట్ నెంబర్-5, నకు చెందినది ఈ ఏకఖండపు నందు క్రయ ఖాళీ స్థలమునకు హద్దులు, లోకల ఈ హద్దులు.

తూర్పు: తగరం వెంకటమ్మ & ఎనగంటి స్వరూప గార్ల ఖాళీ స్థలము ప్లాట్ నెం-4

పడమర: బిరుదు శ్రీనివాస్ గారి వ్యవసాయ భూమి

ఉత్తరం: 30 ఫీట్ల వెడల్పు రోడ్

దక్షిణం: ఎరుకొండ రాజయ్య గారి ఖాళీ స్థలము

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వానిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

పురాతన విగ్రహానికి పూజలు

జ్యోతినగర్, నవంబర్ 21: రామగుండంలోని బీ పవర్‌హౌజ్ డౌన్‌లో బుధవారం లభించిన అతి పురాతన ఆంజనేయస్వామి విగ్రహానికి 22వ డివిజన్ కార్పొరేటర్ కౌశలత గురువారం పూజలు చేశారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన రాముని గుండాల ప్రాంతంలో ఆంజనేయుని విగ్రహం లభించడం ఆనందంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో ఆలయన నిర్మాణం చేపడుతామన్నారు. ప్రస్తుతం తాత్కాలికంగా రేకల షెడ్డు ఏర్పాటు చేస్తానని కార్పొరేటర్ పేర్కొన్నారు.

50 పడకల భవన నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

పెద్దపల్లి, నవంబర్21: పెద్దపల్లి ప్రభుత్వ దవాఖాన ప్రాంగణంలో మరో 50 పడకల భవన నిర్మాణానికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో జరుగుతున్న భవన నిర్మాణాల పురోగతి, టీజీఎంఎస్ఐడీసీ పనుల పై సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి, మంథని, పెద్దపల్లి, నంది మేడారం పరిధిలో జరుగుతున్న ఆసుపత్రి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం పెద్దపల్లి జిల్లా ఆస్పత్రిని సందర్శించి అందుబాటలో ఉన్న స్థలాన్ని పరిశీలించి సూచనలు చేశారు. టీజీఎంఎస్ఐడీసీ ఎస్ఈ దేవేందర్, డీఈ రవీందర్, డీసీహెచ్ఎస్ డాక్టర్ కే శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ ప్లాంటేషన్ పూర్తి చేయాలి

జిల్లాలో జనవరి నాటికి మరో 950 ఎకరాల్లో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు సూచించారు. ఆయిల్ ఫామ్ సాగుపై కలెక్టరేట్‌లో గురువారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు వచ్చిన రైతులకు మొక్కల సరఫరా, డ్రిప్ సౌకర్యం ఏర్పాటు వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో డీహెచ్ఎస్‌వో జగన్మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ : మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

72, 951. 8 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు..

జిల్లాలో ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 11, 193 మంది రైతుల నుంచి 72, 951.8 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8356 మంది రైతులకు రూ. 123. 75 కోట్ల డబ్బులు చెల్లించామని కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

సక్రమంగా ధాన్యం దిగుమతి చేసుకోవాలి

సుల్తానాబాద్, నవంబర్ 21 : రైస్ మిల్లుల్లో ధాన్యం దిగుమతి ప్రక్రియను సక్రమంగా జరిగేలా చూడాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి పూసాలలోని రైస్‌మిల్లును తనిఖీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను వెంటనే ఓపీఎంఎస్ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబందిత అధికారులున్నారు.

ఒక్కో ఆర్పీకి వంద మంది టార్గెట్

- సీఎం సభకు మహిళ లను తరలించాలంటూ మెసేజ్‌లు

కోల్‌సిటీ, నవంబర్ 21: ఈనెల 27న కరీంనగర్‌లో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు ఇప్పటి నుంచే మహిళలను తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని మెప్మా విభాగం నుంచి గురువారం వాయిస్ మెసేజ్‌ల ద్వారా టార్గెట్ నిర్దేశిస్తున్నారు. కార్పొరేషన్‌లోని మహిళా సమాఖ్యల గ్రూపు ప్రతినిధులకు షరతులు విధిస్తున్నారు. ఒక్కో సమాఖ్య నుంచి వంద మంది మహిళల చొప్పున సీఎం సభకు తీసుకురావాలంటూ ఆదేశిస్తున్నారు. దీనితో ఆర్పీలు, మహిళా సమాఖ్య సభ్యులు మానసిక ఆందోళనకు గురవుతున్నారు. మహిళా సమాఖ్యల సమావేశాలకే కాకుండా రాజకీయ ప్రచార కార్యక్రమాలకు కూడా తమను బలి చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ ఆర్పీ తప్పకుండా వంద మంది మహిళల చొప్పున సీఎం సభకు తీసుకురావాలంటూ షరతులు విధించడం నగర పాలక సంస్థలో చర్చనీయాంశమైంది.

యాంటీమైక్రోబయల్‌పై అవగాహన

అవగాహన కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 21: ప్రపంచ యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్(ఏఎంఆర్) వ్యాధి అవగాహన వారోత్సవాల్లో భాగంగా గోదావరిఖనిలోని సిమ్స్ కళాశాలలో గురువారం సదస్సు నిర్వహించారు. వ్యాధి ప్రాథమిక లక్షణాల గురించి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు, వైఎస్ ప్రిన్సిపాల్ నరేందర్ అవగాహన కల్పించారు. వ్యాధి నివారణ చర్యలు, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రజారోగ్యానికి సంబంధించి పేర్కొన్న ప్రమాదాలపై వైద్య విద్యార్థులకు వివరించారు. ఇక్కడ వైద్య మెడికల్ కళాశాల మైక్రోబయోలజీ హెచ్ఓడీ ఓబులేశ్, ఫార్మకాలజీ హెచ్‌వోడీ డాక్టర్ అనంతబాబు, జనరల్ మెడిసిన్ విభాగం హెచ్‌వోడీ అశోక్, గైకాలజిస్ట్ అరుణ తదితరులు ఉన్నారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

మంథని, నవంబర్21: గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి, వారి నుంచి 1.232 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ ఎం రమేశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పక్కా సమాచారం మేరకు మంథని సీఐ రాజు ఆధ్వర్యంలో ఎస్ఐ రమేశ్, సిబ్బంది కలిసి కుచిరాజ్‌పల్లి శివారులో అనుమానాస్పదంగా తిరుగుతున్న నక్క ప్రేమస్, ఎండీ అర్షద్‌ను పట్టుకొని విచారించారు. వారి వద్ద గంజాయి ఉన్నట్లు తెలిసిందన్నారు. వారి నుంచి రూ. 30,800 విలువైన గంజాయి, 3 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నిందితులను అదుపులోకి తీసుకోని ఠాణాకు తరలించి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని పేర్కొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 21: తమిళనాడులోని కృష్ణగిరి జిల్లా హోసూర్ కోర్టులో న్యాయవాది కన్నన్‌ను కోర్టు ఆవరణలో హత్య చేయడాన్ని నిరసిస్తూ గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం విధులు బహిష్కరించారు. మున్సిఫ్‌కోర్టు కాంప్లెక్స్‌తో పాటు సీనియర్ సివిల్ జడ్జి అదనపు జిల్లా న్యాయస్థానంలో కోర్టు కేసు కార్యకలాపాలు నిలిచిపోయాయి. బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు తౌటం సతీశ్, జవ్వాజి శ్రీనివాస్, ప్రతినిధులు రాంటెంకి శ్రీనివాస్, గోశిక ప్రకాశ్, ప్రవీణ్‌కుమార్,లింగస్వామి, భానుకృష్ణ, వరలక్ష్మి ఉన్నారు.

మళ్లీ బ్లాస్టింగ్‌లతో భయాందోళనలు

కోల్‌సిటీ, నవంబర్ 21: ఓసీపీ-5లో మళ్లీ బ్లాస్టింగ్‌ల మోతాదును పెంచడంతో సమీప డివిజన్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ ఆరోపించారు. ఓసీపీ-5 లో ఉత్పత్తి పెంపు కోసం అధికారులు నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్‌ల మోతాదును పెంచడంతో పక్కనే ఉన్న 12, 11, 13, 44,33 డివిజన్లలోని ఇండ్లు పగుళ్లు చూపుతున్నాయనీ, దీనితో ఇండ్లు కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. బ్లాస్టింగ్‌ల మోతాదును తగ్గించని పక్షంలో ప్రజలతో కలిసి పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు.

రామగుండం బల్దియాకు మొండి బకాయిలు

కోల్‌సిటీ, నవంబర్ 21: రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఆస్తి పన్ను బకాయిలు వసూలు చేసేందుకు రామగుండం తహసీల్దార్, అధికారులు రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగిస్తున్నారు. దీనితో మొండి బకాయిలు ఒక్కొక్కటిగా వసూలవుతున్నాయి. నగర పాలక సంస్థకు ఓ ఇంటి నుంచి బకాయిపడిన ఆస్తి పన్ను రూ.24,81,668లు వసూలైంది. మాతంగి కాలనీలోని ఆస్తికి సంబంధించి పన్ను బకాయిలను యజమానుల తరపున హర్ష, వెంకటేశం, నూరుల్ హుస్సేన్ గురువారం నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ అరుణ శ్రీకి స్వయంగా చెక్కు అందించారు. ఇక్కడ నగర పాలక సంస్థ సూపరింటెండెంట్ ఆంజనేయులు, ఆర్ఐ శంకర్ రావు, కరుణాకర్ పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

యైటింక్లయిన్ కాలనీ, నవంబర్ 21: ఈనెల 23, 24 తేదీల్లో ఎన్టీపీసీలో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఉల్లి మొగిలి కోరారు. స్థానిక సీఐటీయూ కార్యాలయం ఆవరణలో మహా సభల పోస్టర్ విడుదల చేశారు. క్యాక్రమంలో నాయకులు చల్లూరి లక్ష్మణ్, వేల్పుల రవి, రషీద్ ఖాన్, రాజు, శంకర్, భూమన్న, సారంగం, వెంకట నర్సయ్య, సాంబరాజు పాల్గొన్నారు.

రామగిరి, నవంబర్ 21: సీపీఎం జిల్లా మూడో మహాసభలను పోస్టర్‌ను సెంటినరీకాలనీలో సీపీఎం రాష్ట్ర నాయకుడు ముత్యం రావు విడుదల చేశారు.

రామగుండంలో ఆగంతకుడు?

కోల్‌సిటీ, నవంబర్ 21ః 'హలో... నేను రామగుండం మున్సిపల్ ఆఫీస్ నుంచి మాట్లాడుతున్న... మీరు ట్రేడ్ లైసెన్సు ఫీజు చెల్లించాల్సి ఉంది.. నా ఈ నంబర్‌కు గూగుల్ పే, ఫోన్ ద్వారా గానీ చెల్లించాలి..' అంటూ ఓ ఆగంతకుడు నగరంలోని పలువురు వ్యాపారులకు ఫోన్ కాల్స్ చేస్తున్నట్లు తెలిసింది. గతంలో ఇదే తరహాలో గుర్తు తెలియని ఆగంతకుడు తాను రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అంటూ గోదా వరిఖని, ఎన్టీపీసీలోని పలువురు దుకాణాల వ్యాపారులకు ఫోన్ కాల్స్ చేసి ట్రేడ్ లైసెన్సు ఫీజు వసూలు చేశాడు. ఈ విషయం బహిర్గతం కావడంతో అధికారులు అప్రమత్తం కావడంతో సదరు ఆగంతకుడు జారుకున్నాడు. ఏడాది తర్వాత అదే తరహాలో మళ్లీ ఆగంతకుల నుంచి పలువురు వ్యాపారులకు ఫోన్ కాల్స్ వస్తున్నాయి. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం నుంచి ఫోన్ చేస్తున్నామంటూ గుర్తు తెలియని వ్యక్తి సైబర్ నేరాలకు పాల్పడేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఆగంతకుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు ఎవరూ స్పందించవద్దని కమిషనర్ జే అరుణ శ్రీ తెలిపారు. డీ అండ్ ఓ ట్రేడ్ లైసెన్సు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే సౌలభ్యం ఉందని, ఇంటర్నెట్, మీ సేవా కేంద్రం, స్మార్ట్ ఫోన్‌లో సిటిజెన్ బడ్డీ యాప్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలి పారు. వివరాలకు రామగుండం నగర పాలక సంస్థ లైసెన్సు విభాగంలో సంబంధిత అధికారి ఫోన్ నం.99666 26680లో సంప్రదించవచ్చని తెలిపారు. వ్యాపారులు డీ అండ్ ఓ ట్రేడ్ లైసెన్సు తీసుకోవాలని కోరారు.

నిజాయితీ చాటుకున్న బస్సు కండక్టర్, డ్రైవర్

- రూ.70 వేల నగదు బ్యాగు అప్పగింత

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 21: మార్కండయకాలనీకి చెందిన పుల్చేరి రజిత, అఖిల అనే మహిళలు బస్సులో రూ.70 వేల నగదు కలిగి ఉన్న బ్యాగు, రెండు సెల్‌ఫోన్లను మరిచిపోయారు. గమనించిన బస్సు కండక్టర్ పీ వనిత, డ్రైవర్ నాగేంద్ర గుర్తించి ప్రయాణికురాలికి అప్పగించి తమ నిజాయితీని చాటుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. గోదావరిఖని ఆర్టీసీ డిపోకు చెందిన పల్లెవెలుగు బస్సులో ఇద్దరు మహిళలు ప్రయాణించారు. వారి వద్ద ఉన్న బ్యాగులో రూ.70 వేగల నగదు, రూ. 40వేల విలువ చేసే రెండు సెల్‌ఫోన్లను మరిచి బస్సు దిగారు. ఈ క్రమంలో బస్సు కండక్టర్, డ్రైవర్ బస్సులో ఉన్న నగదు బ్యాగును గమనించి డిపో మేనేజర్ ఎం నాగభూషణంకు అప్పగించారు. డీఎం బాధితులకు నగదు బ్యాగుతో పాటు సెల్‌ఫోన్లను తిరిగి అప్పగించి ఆర్టీసీ సిబ్బంది నిజాయితీని అభినందించారు. పోయిన నగదుబ్యాగు తిరిగి చేతికి రావడంతో బాధితులు ఆర్టీసీ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ డిపో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ కే గీతా కృష్ణ, పీ లింగయ్య ఉన్నారు.

రెండో రోజూ కాంట్రాక్టు కార్మికుల టూల్ డౌన్

పాలకుర్తి,నవంబర్21: దీపావళి బోనస్ కోసం బసంత్‌నగర్ కేశోరాం కాంట్రాక్టు కార్మికులు చేపట్టిన టూల్ డౌన్ సమ్మె రెండో రోజుకు చేరింది. గురువారం కర్మాగారం ప్రధాన ద్వారం ఎదుట రెండుగంటల పాటు ఆందోళన చేసిన అనంతరం, టూల్ డౌన్ సమ్మె కొనసాగించారు. యాజమాన్యం స్పందించకపోతే సమ్మె నిరవధికంగా కొనసాగుతుందని కార్మికసంఘం అధ్యక్షుడు కౌశికహరి హెచ్చరించారు.

24న ప్రజా పాలన ప్రజా విజయోత్సవం

పెద్దపల్లి/మంథని, నవంబర్21: మంథనిలో ఈ నెల 24న ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి డీపీఆర్వో బీ జగన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం పిలిచింది అనే రాష్ట్ర కళా బృందం ఈ నెల 24న మంథనికి రానుంది. మంథనిలోని శివ కిరణ్ గార్డెన్స్‌లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని , ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

కాల్వశ్రీరాంపూర్, నవంబర్21: కాల్వశ్రీరాంపూర్‌లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వేణు గురువారం పరిశీలించారు.తహసీల్దార్ వకీల్, డీటీ శంకర్, ఆర్ఐలు అజీమ్, రాజేందర్ , ఏవో నాగార్జున, సీఈవో కోలేటి శ్రీనివాస్ ఉన్నారు.

పెద్దపల్లి రూరల్, నవంబర్ 21: పెద్దబొంకూర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వేణు సందర్శించారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం, నిల్వ ఉన్న దాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

సన్నాహక సమావేశం

ధర్మారం,నవంబర్ 21: డిసెంబర్ ఒకటో తేదీన సికింద్రాబాద్‌లో నిర్వహించనున్న మాలల సింహ గర్జన సభ విజయవంతానికి ధర్మారంలోని మాల సంఘం భవనంలో గురువారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాల మహానాడు నిర్వహిస్తున్న పాదయాత్రకు సంఘీభావం ప్రకటించారు. కాడే సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో దేవి రాజలింగయ్య, దేవి జనార్దన్, బొడ్డు రాము లు, దేవి రమణ, చెనెల్లి సాయికుమార్, భారత స్వామి, గంధం నారాయణ, గంధం మహిపాల్, సూర వెంకటేశం, అయిత వెంకటస్వామి, దాసరి స్వామి, పానుగంటి కిషన్, పెంచికల మల్లేశం, పడిదం చంద్ర